షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1 YEAR HAPPY WORK ANNIVERSARY...

సంపుటి : 2 సంచిక : 47 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 21 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 21 january 2025 PAGES : 8 PRICE : 5/-

# గ్రామ పంచాయతీ క్లస్టర్ వ్యవస్థకు కొత్త రూపు



- ఆదాయ ప్రాతిపదికతతోపాటు జనాభా ప్రాతిపదికనను జోడించి కొత్త గ్రేడ్లు
- గ్రేడ్లు ఆధారంగా సిబ్బంది కేటాయింపు
- గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బందితో సమన్వయం
- అధ్యయనం చేసి సిఫార్సులు చేసేందుకు కమిటీ ఏర్పాటు
- ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్





## పరిశ్రమల ఏర్పాటుకు ఏపీలో పూర్తి సానుకూల వాతావరణం


- జ్యూరిచ్‌లో స్విస్ పారిశ్రామికవేత్తలతో మంత్రి నారా లోకేశ్ భేటీ
- ఏడు నెలల క్రితం ఏర్పాటైన ప్రగతిశీల ప్రభుత్వం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను అమలు చేస్తోందని వెల్లడి
- దేశంలో మరెక్కడా లేనివిధంగా పారిశ్రామిక ప్రోత్సహకాలు
- రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటు చేసే సంస్థలకు 15 రోజుల్లో అన్ని అనుమతులు మంజూరు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ప్రత్యేక వ్యవస్థను సిద్ధం

**జ్యూరిచ్**

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపీలో మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్అండ్‌డీ కేంద్రాలు, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ప్రెసిషన్ ఇన్‌స్ట్రుమెంట్స్ తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని పారిశ్రామికవేత్తలను ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కోరారు. పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూల వాతావరణం ఆంధ్రప్రదేశ్‌లో ఉందన్నారు. జ్యూరిచ్‌లో స్విస్ పారిశ్రామికవేత్తలతో ఆయన - మిగతా3లో

## యువత వల్లే దేశం అభివృద్ధి

- యువతలో సరికొత్త ఆలోచనలు రావాలి
- చైతన్యవంతులు కావాలి
- జైలులో ఉన్నప్పుడు బాగా మద్దతిచ్చారు
- తెలుగు పారిశ్రామికవేత్తలు, ప్రవాసాంధ్రులతో సీఎం చంద్రబాబు భేటీ
- తెలుగువాళ్లు ఎక్కడైనా గొప్పగా పని చేస్తారు
- "మరో జన్మ ఉంటే తెలుగువాడిగానే పుట్టించాలని దేవుడిని కోరుకుంటున్నా
- ఆ రోజుల్లో ఐటీకి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చా
- అనేకమంది యువత గ్రామాల నుంచి నగరాలకు వచ్చి ఐటీ చదువుకున్నారు.



**జ్యూరిచ్**

రాజకీయాల్లోకి వచ్చేలా యువతను ఎక్కువగా ప్రోత్సహించానని సీఎం చంద్రబాబు తెలిపారు. ఏ దేశమైనా యువత వల్లే అభివృద్ధి చెందుతుందని చెప్పారు. యూరప్‌లోని 12 దేశాల నుంచి ఈ సమావేశానికి వచ్చారని పేర్కొన్నారు. అవకాశం ఉన్న ప్రతిచోటుకూ మనవాళ్లు వెళ్లిపోతారని వివరించారు. తెలుగువాళ ఎక్కడైనా గొప్పగా పని చేస్తారని అదేవిధంగా రాణిస్తారని అన్నారు. తాను జైలులో ఉన్నప్పుడు మీరంతా బాగా మద్దతిచ్చారని గుర్తుచేశారు. జ్యూరిచ్‌లో ఏర్పాటు చేసిన తెలుగు పారిశ్రామికవేత్తలు, ప్రవాసాంధ్రుల భేటీలో ఆయన పాల్గొని మాట్లాడారు. "మరో జన్మ ఉంటే తెలుగువాడిగానే పుట్టించాలని దేవుడిని కోరుకుంటున్నా. యువతలో సరికొత్త - మిగతా3లో



## సుప్రీంకోర్టులో రాహుల్‌కు బిగ్ రిలీఫ్

- అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలపై పరువునష్టం కేసు
- పరువునష్టం కేసు వేసిన బీజేపీ కార్యకర్త
- బాధిత వ్యక్తి మాత్రమే పరువునష్టం కేసు వేయగలరన్న రాహుల్ తరపు న్యాయవాది

## జ్యూరిచ్‌లో కలుసుకున్న తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు

- రాష్ట్ర అభివృద్ధిపై చర్చ
- ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనున్న ఇద్దరు ముఖ్యమంత్రులు

**దావోస్**

దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్ ఎయిర్‌పోర్టులో కలుసుకున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్కడ కాసేపు మాట్లాడుకున్నారు. రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, వివిధ పెట్టుబడులపై ఇద్దరు ముఖ్యమంత్రులు కాసేపు చర్చించుకున్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు అక్కడి ప్రవాస తెలుగు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈనెల 23 వరకు రేవంత్ రెడ్డి దావోస్?లో పర్యటించనున్నారు. దేశ, విదేశాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తలతో తెలంగాణ రైజింగ్ బృందం చర్చించనుంది. మరోవైపు జ్యూరిచ్ పర్యటనలో - మిగతా3లో




## పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్‌గా ఆర్కే మీనా

- 27 మంది ఐపీఎస్‌ల బదిలీ
- రాష్ట్రంలో భారీ ఎత్తున ఐపీఎస్ అధికారుల బదిలీ
- ఏపీ ఫోరెన్సిక్ ల్యాబ్ డైరెక్టర్ గా జి.పాలరాజుకు పోస్టింగ్
- శాంతిభద్రతల అదనపు డీజీగా ఎన్. మధుసూదన్‌రెడ్డి

# యువత వల్లే దేశం అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి
ఆలోచనలు రావాలి, చైతన్యవంతులు కావాలి. ఆ రోజుల్లో ఐటీకి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చా. అనేకమంది యువత గ్రామాల నుంచి నగరాలకు వచ్చి ఐటీ చదువుకున్నారు. హైదరాబాద్‌లో భూములు అమ్ముకోవద్దని అనేకమందికి చెప్పా. హైదరాబాద్‌లో భూములకు మంచి ధర వస్తుందని ఆనాడే చెప్పా." – చంద్రబాబు, ముఖ్యమంత్రి

'తెలంగాణలో అత్యధిక తలసరి ఆదాయానికి హైదరాబాద్ సంపదే కారణం. చదువులో ఆడపిల్లలపై వివక్ష చూపించవద్దని ఆనాడే చెప్పా. ఇప్పుడు యువతులు కూడా అనేక రంగాల్లో రాణిస్తున్నారు. ఇప్పుడు ఏ ఐటీ కంపెనీకి వెళ్లినా అమ్మాయిలు కనిపిస్తున్నారు. ప్రస్తుతం యువకుల కంటే యువతులకే ఎక్కువ ఆదాయం వస్తోంది. పురుషుల కంటే మహిళలే తెలివైన వాళ్లని నిరూపితమైంది. డబుల్ ఇన్‌కమ్ నో కిడ్స్ లెట్స్ ఎంజాయ్ విధానం వచ్చింది. జనాభా తగ్గిపోయి అనేక దేశాలు ఇబ్బంది పడుతున్నాయి' అని సీఎం వివరించారు. హైదరాబాద్‌లో ఐటీ అభివృద్ధికి చంద్రబాబు ఎంతో కృషి చేశారని మంత్రి లోకేశ్ గుర్తుచేశారు. చంద్రబాబు చేతిలో ఫైళ్లు పట్టుకుని న్యూయార్క్ వీధుల్లో తిరిగారని అన్నారు. ఆలోచనలు, ఉత్సాహంలో ఆయనతో పోటీపడలేకపోతున్నామని చెప్పారు. జైలులో పెట్టినప్పుడూ చంద్రబాబు అధైర్యపడలేదని ఆయన్ని కలిసేందుకు వెళ్లిన తమకే ధైర్యం చెప్పేవారని వివరించారు. ఎక్కడికి వెళ్లినా తెలుగువాళ్లు గొప్పగా ఉండాలని ఆయన అంటారని లోకేశ్ వెల్లడించారు. అన్ని రంగాల్లో చంద్రబాబే మనకు స్ఫూర్తి అని



కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఆయన నిజంగా విజనరీ నాయకుడని చెప్పారు. చంద్రబాబు ఏపీని అభివృద్ధి బాట పట్టిస్తున్నారని వివరించారు. తెలుగువాళ్లు సాధించలేనిది ఏమీ లేదని ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా మనవారు కనిపిస్తారని తెలిపారు. ఏపీలో కూటమి ప్రభుత్వ గెలుపునకు ఎన్‌ఆర్‌ఐల పాత్ర కూడా ఉందని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. చంద్రబాబు రూపంలో ఏపీకి మంచి పరిపాలకుడు వచ్చారని మంత్రి టీజీ భరత్ అన్నారు. చాట్ జీపీటీని కొన్ని ప్రశ్నలు వేశానని చెప్పారు. రాజకీయాల్లోకి రాకుంటే చంద్రబాబు ఏం అయ్యేవారని ప్రశ్నించగా ఇండియన్ ఎలాన్ మస్క్ అయ్యేవారని చాట్ జీపీటీ చెప్పిందని భరత్ వ్యాఖ్యానించారు.

## జ్యూరిచ్‌లో కలుసుకున్న తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు



-మొదటిపేజీ తరువాయి
చంద్రబాబు వెంట కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, అధికారులు ఉన్నారు. ఇవాళ పెట్టుబడిదారులతో చంద్రబాబు బృందం సమావేశం కానుంది.

# గ్రామ పంచాయతీ క్లస్టర్ వ్యవస్థకు కొత్త రూపు

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జనవరి 20)
గ్రామీణ ప్రజలకు నిరంతరాయంగా పంచాయతీ సేవలు అందేలా చూడాలని, దీనికోసం సిబ్బంది లేమి సమస్యను అధిగమించాలని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ అధికారులకు స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని గ్రామ పంచాయతీల క్లస్టర్ విధానంలో మార్పులు చేపట్టి, కొత్త మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. గతంలో పంచాయతీల ఆదాయాన్ని ప్రాతిపదికగా తీసుకొని మాత్రమే చేపట్టిన క్లస్టర్ గ్రేడ్ల విభజన విధానానికి, నూతనంగా జనాభాను కూడా ప్రాతిపదికగా తీసుకొని పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లు విభజించాలని సూచించారు. సిబ్బంది నియామకం విషయంలో హెచ్చుతగ్గులు లేకుండా, గ్రామ పంచాయతీల్లో సేవలు నిరంతరాయంగా ప్రజలకు అందాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ తన క్యాంపు కార్యాలయంలో గ్రామ పంచాయతీల క్లస్టర్ గ్రేడ్ల విభజనపై సమీక్ష చేశారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**కీలకమైన అంశాల ప్రస్తావనతో సాగిన సమీక్ష:**
ఆదాయం ఎక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభా తక్కువగా ఉండి, ఆదాయం తక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభాగా ఎక్కువగా ఉండే పరిస్థితుల్లో పాత క్లస్టర్ వ్యవస్థ వల్ల సిబ్బంది నియామకం విషయంలో తలెత్తుతున్న ఇబ్బందులు ఈ సమీక్షలో ప్రస్తావనకు వచ్చాయి. గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని కొత్త క్లస్టర్ గ్రేడ్ల విభజన విధానంలో సిబ్బందిని నియమించుకోవడంపై చర్చించారు.. ఈ విధంగా చేయడం వల్ల మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాలు అమలు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణతో పాటు



గ్రామ పంచాయతీల ప్రాథమిక బాధ్యత అయిన తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, అంతర్గత రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్య మెరుగుదలకు తగినంత మంది సిబ్బంది ఉంటారని, వీటిపై అధ్యయనం చేసి పంచాయతీల్లో పరిపాలన సులభతరం చేసేందుకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు కమిటీ వేయాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. కొత్త క్లస్టర్ల విభజన, గ్రేడ్ల కేటాయింపుపై ప్రభుత్వానికి ఈ కమిటీ సిఫార్సులు చేయనుంది. పంచాయతీరాజ్ శాఖ నుంచి నలుగురు ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటవుతుంది.. జిల్లా యూనిట్ ప్రాతిపదికన 26 జిల్లాల్లో ఉన్న పంచాయతీల ఆదాయం, జనాభాను ప్రాతిపదికగా తీసుకొని జిల్లా కలెక్టర్లు ఇచ్చే నివేదికలను రాష్ట్ర కమిటీ పరిశీలించిన తర్వాత పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లను ప్రభుత్వానికి నివేదిస్తుంది. గ్రేడ్ల ఆధారంగా పంచాయతీ, సచివాలయ సిబ్బందిని పంపిణీ చేయడానికి మార్గదర్శకాలను రూపొందిస్తారు.

## పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్‌గా ఆర్కే మీనా




రాష్ట్రంలో భారీగా ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు. మొత్తం 27 మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ విజయానంద్ ఉత్తర్వులు ఇచ్చారు. రాజీవ్‌కుమార్ మీనాను ఆంధ్రప్రదేశ్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్‌గా నియమించారు. శాంతిభద్రతల అదనపు డీజీగా ఎన్. మధుసూదన్‌రెడ్డి నియమితులయ్యారు. ఐజీపీ (ఆపరేషన్స్)గా సీహెచ్ శ్రీకాంత్ బదిలీ అయ్యారు. టెక్నికల్ సర్వీసెస్ ఐజీపీగానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఏపీఎస్పీ బెటాలియన్ ఐజీపీగా బి.రాజకుమారి, ఏపీ ఫోరెన్సిక్ ల్యాబ్ డైరెక్టర్‌గా జి. పాలరాజు, బాధ్యతలు స్వీకరించనున్నారు.

బదిలీ అయిన ఐపీఎస్‌లు వీరే :
కాకినాడ ఎస్పీ విక్రాంత్ పాటిల్ కర్నూలు ఎస్పీగా బదిలీ
తిరుపతి ఎస్పీగా హర్షవర్ధన్ రాజు
ఏసీబీ డైరెక్టర్‌గా ఆర్. జయలక్ష్మి
తిరుపతి ఎస్పీగా హర్షవర్ధన్ రాజు
తిరుపతి జిల్లా ఎర్రచందనం యాంటీ స్మగ్లింగ్ టాస్క్‌ఫోర్స్ ఎస్పీగా ఎల్. సుబ్బారాయుడు
ఏపీఎస్పీ కర్నూల్ సెకెండ్ బెటాలియన్ కమాండెంట్‌గా ఎం. దీపిక
కో–ఆర్డినేషన్, హ్యూమన్ రైట్స్ అండ్ లీగల్ ఎస్పీగా కేఎస్ఎస్‌వీ సుబ్బారెడ్డి
కాకినాడ ఎస్పీగా బిందు మాధవ్
కడప ఎస్పీగా ఈజీ అశోక్ కుమార్
ఇంటెలిజెన్స్ ఎస్పీగా ఎ. రమాదేవి
విజయవాడ డీసీపీ (అడ్మినిస్ట్రేషన్)గా సరిత
ఎస్‌సీఆర్‌బీ, సీఐడీ ఎస్పీగా పి. పరమేశ్వరరెడ్డి
సీఐడీ ఎస్పీగా ఎస్. శ్రీధర్ (అవకాశం)
విశాఖపట్నం డీసీపీ (అడ్మినిస్ట్రేషన్)గా కృష్ణకాంత్ పటేల్
అల్లూరి సీతారామరాజు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మినిస్ట్రేషన్)గా ధీరజ్ కునుబిల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా అదనపు ఎస్పీ (ఆపరేషన్స్)గా జగదీశ్
ఇంటెలిజెన్స్ ఎస్పీగా జె. రామ మోహన్‌రావు
సీఐడీ ఎస్పీగా ఎన్. శ్రీదేవి రావు
పీటీవో డీఐజీగా– సత్య యేసుబాబు
వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ డీఐజీగా అన్బురాజన్
గ్రేహౌండ్స్ డీఐజీగా బాబూజీ అట్టాడ
ఏపీఎస్పీ డీఐజీగా ఫక్కీరప్ప
సీఐడీ ఎస్పీగా కె. చక్రవర్తి నియమితులయ్యారు.

# వేమిరెడ్డి రూట్ మారుతోందా

**నెల్లూరు :** నెల్లూరు జిల్లాలో బలమైన నేతగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆవిర్భవించారు. 2019 ఎన్నికలకు ముందే జగన్ పార్టీలో ఆయన చేరి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. తర్వాత 2019 నుంచి 2024 వరకూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వైసీపీలో కీలకంగానే వ్యవహరించారు. రాయలసీమలోని కొన్ని జిల్లాలకు జగన్ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని సమన్వయ కర్తగా కూడా నియమించారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి నెల్లూరు జిల్లాలో మంచి పేరుంది. ఆయన తన సేవా కార్యక్రమాలతో జనంలో పాపులర్ అయ్యారు. దీనికి తోడు ఆర్థికంగా బలమైన కుటుంబం కావడం కూడా జగన్ పార్టీ చేరదీసిందనే చెప్పాలి. అయితే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి 2024 ఎన్నికలకు ముందు వరకూ వైసీపీలో ఉన్నా తర్వాత ఆయన అందులో కంఫర్ట్ గా లేరు. తాను చెప్పిన వారికే నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో శాసనసభ సీట్లు ఇవ్వాలని జగన్ వద్ద షరతు పెట్టారు. అయితే అందుకు జగన్ అంగీకరించలేదు. దీంతో వెంటనే వేమిరెడ్డి జగన్ ను వదలి జెండా మార్చారు. నెల్లూరులో అప్పటికే బలహీనంగా ఉన్న టీడీపీ వేమిరెడ్డిని సాదరంగా ఆహ్వానించింది. ఆయనకు నెల్లూరు పార్లమెంటు సీటు, ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి కోవూరు అసెంబ్లీ టిక్కెట్ ఇచ్చారు. ఇద్దరూ మొన్నటి ఎన్నికల్లో విజయం సాధించారు. వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి టీటీడీ పాలకమండలిలో సభ్యురాలిగా కూడా నియమించారు. అయినా వేమిరెడ్డిలో ఎక్కడో ఏదో తేడా కొట్టినట్లు కనిపిస్తుంది. నిన్న ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఈ విషయం స్పష్టమయింది. టీడీపీ స్థానిక నేతలకు, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి మధ్య సఖ్యత లేదని గత కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. అనేక విషయాల్లో అభిప్రాయ బేధాలు నేతలతో ఆయనకు ఉన్నట్లు



కథనాలు కూడా ప్రచురితమయ్యాయి. కానీ ఇద్దరూ వైసీపీ నుంచి వచ్చారు కనుక టీడీపీలో తమకు ప్రాధాన్యత దక్కుతుందని భావించారేమో. కానీ వారు ఆశించినంత ప్రయారిటీ లభించకపోవడం, లోకల్ టీడీపీ లీడర్లు పెత్తనం చేస్తుండటం వేమిరెడ్డి వర్గాన్ని కొంత ఇరుకున పెట్టిందంటున్నారు. అందుకే వేమిరెడ్డి గత కొంత కాలంగా అసంతృప్తిగా ఉన్నారని టీడీపీ అనుకూల మీడియాలోనే వార్తలు వచ్చాయి. అయితే పార్టీ నుంచి వెళ్లి పోయే పరిస్థితుల్లో లేవని అందరూ సరిపెట్టుకున్నారు. అధినాయకత్వం కూడా దీనిపై పెద్దగా దృష్టి పెట్టలేదు. తాజాగా ఎన్టీఆర్ వర్ధంతి రోజున ఈ విషయం మరోసారి స్పష్టమయింది. ఆంధ్రప్రదేశ్ లో మీడియా రెండు వర్గాలుగా విడిపోయిన సంగతి అందిరికీ తెలిసిందే. ప్రముఖ పత్రికలు చంద్రబాబుకు మద్దతు పలుకుతుండగా, సాక్షి సొంత పత్రిక కావడంతో సహజంగా జగన్ వైపే ఉంటుంది. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడమే ఈ పత్రికల్లో చూస్తుంటాం. అంతేకాదు.. ఒకరికి సంబంధించిన ప్రకటనలు మరొకరికి ఇచ్చే పరిస్థితి కూడా లేదు. కానీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా సాక్షికి ఫుల్ పేజీ యాడ్ ఇవ్వడం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. చర్చ మాత్రమే కాదు దుమారమే రేపాయి. సాక్షిలో కూడా ఈ ప్రకటన ప్రధానంగా ప్రచురితం కావడంతో అనేక అనుమానాలు తావిస్తున్నాయి. ప్రకటనలో లోకేష్, చంద్రబాబును పొగుడుతూ ఉన్న ప్రకటన చేసినప్పటికీ అది సాక్షిలో రావడమే ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ అయింది. వేమిరెడ్డిపై పార్టీ నేతల్లో మరింత అనుమానాలు పెరగడానికి కారణమయ్యాయని పార్టీ వర్గాలనుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

## పరిశ్రమల ఏర్పాటుకు ఏపీలో పూర్తి సానుకూల వాతావరణం



-మొదటిపేజీ తరువాయి
సమావేశమయ్యారు.ఏపీలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏడు నెలల క్రితం ఏర్పాటైన ప్రగతిశీల ప్రభుత్వం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను అమలు చేస్తోందని లోకేశ్ వెల్లడించారు. దేశంలో మరెక్కడా లేనివిధంగా పారిశ్రామిక ప్రోత్సహకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటు చేసే సంస్థలకు 15 రోజుల్లో అన్ని అనుమతులు మంజూరు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్?మెంట్ బోర్డు ప్రత్యేక వ్యవస్థను సిద్ధం చేసిందని పేర్కొన్నారు.

"ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూలమైన వాతావరణం నెలకొని ఉంది. 1053 కిలోమీటర్ల సుదూర తీరప్రాంతం, విశాలమైన రోడ్లు, ఎయిర్ కనెక్టివిటీ, విశాఖపట్నం, కాకినాడ, కృష్ణపట్నం నౌకాశ్రయాలు ఉన్నాయి. మరో ఏడాదిన్నరలో భోగాపురం, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు అందుబాటులోకి వస్తాయి. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డీప్?టెక్ రంగాల్లో అధునాతన ఆవిష్కరణల కోసం ఏపీ విశ్వవిద్యాలయాలతో కలసి స్విస్ పరిశోధన సంస్థలు కలసి పని చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా." – లోకేశ్, ఐటీ శాఖ మంత్రి

ఏపీలో స్టార్టప్‌లను ప్రోత్సహించడం, సాంకేతికత బదిలీల కోసం ఇన్నోవేషన్ హబ్, ఇంక్యుబేటర్లు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని లోకేశ్ పారిశ్రామికవేత్తలను కోరారు. ఆంధ్రప్రదేశ్?లో స్విస్ వెకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ మోడల్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర యువత నైపుణ్యాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పుణేలో గెబిరిట్ తరహాలో ప్లంబింగ్ ల్యాబ్‌లు, శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని లోకేశ్ సూచించారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

## పోర్టుల అభివృద్ధి పై సమీక్ష



**(షణ్ముఖ వెలుగు, మంగళగిరి, జనవరి 20)**

మంగళగిరిలోని ఏపీ మారిటైమ్ బోర్డు కార్యాలయంలో పోర్టుల అభివృద్ధి - పురోగతిపై ఆ శాఖ ఉన్నతాధికారులతో రాష్ట్ర రోడు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, మారిటైమ్ బోర్డు సీఈఓ ప్రవీణ్ ఆదిత్య, సి ఎఫ్ ఓ డోలా శంకర్, ఏపీ మారిటైమ్ బోర్డ్ చీఫ్ ఇంజనీర్ జీ.వి రాఘవరావు, కాకినాడ పోర్ట్ ఆఫీసర్ ధర్మశాస్త్ర తదితరులు పాల్గొన్నారు. దామచర్ల సత్య,మంత్రికి మర్యాదపూర్వకంగా శాలువా, (తరువాయి 4లో...)

# స్థానికుడే పాలకుడైతే....

## కనిగిరిలో ఇదే చర్చ

### పదేళ్ళుగా నిరుపయోగంగా ఉన్న గొర్రెల మండి ప్రారంభం

### ఐదు హామీలపై ఎమ్మెల్యే ఉగ్ర దృష్టి









**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 20)**

స్థానికుడే పాలకుడవ్వాలి. అప్పుడే అభివృద్ధి జరుగుతుంది. పార్టీ ఏదైనా ప్రజల కోసం పరితపించే, అభివృద్ధి చేసే నాయకుడిని ఎన్నుకోవాలి. అప్పుడే అభివృద్ధి జరుగుతుందంటున్నారు కనిగిరి ప్రజలు. 2013లో ఎమ్మెల్యేగా ఉన్న డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పొదిలి రోడ్డులో పొగాకు బోర్డు ఎదురు పశు పోషకుల కోసం గొర్రెల మండిని నిర్మించారు. ఆ గొర్రెల మండి పదేళ్ళుగా ప్రారంభానికి నోచుకోక అప్పటి పాలకులు పశుపోషకుల నుండి శాపనార్థాలు పెట్టించుకున్నారు. కానీ తిరిగి కనిగిరి ఎమ్మెల్యేగా డాక్టర్ ఉగ్ర గెలిచిన ఆరు నెలలకే నిరుపయోగంగా ఉన్న ఆ గొర్రెల సంతను సోమవారం ప్రారంభించారు. కనిగిరి ప్రాంతంలో పశు సంతతి ఎక్కువగా ఉందని, పశు పోషణే ప్రస్తుతం ఈ ప్రాంత ప్రజలకు ప్రధాన జీవనాధారంగా ఉందని, అందుకే గొర్రెల, మేకల సంతను ప్రారంభించి పశుపోషకులు దళారుల బారిన పడకుండా ఉండేందుకే ప్రతి బుధవారం సంతను నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిలాఫలకాలు వేయించుకుని ఆ తరువాత నిర్మాణం విషయం గాలికొదిలేసే పాలకుడిని కాదని, ఓట్ల కోసం రాజకీయం చేసే వ్యక్తిని కానే కాదని, అభివృద్ధే తన అజెండా అని పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే తన అజెండా అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పదేళ్ళుగా నిర్మాణం జరిగిన గొర్రెల సంత నిరుపయోగంగా ఉండటానికి గత పాలకులే కారణమని పలువురు నాయకులు విమర్శించారు. స్థానికుడే పాలకుడైతే అభివృద్ధి జరుగుతుందనే చర్చ సోమవారం కనిగిరి నియోజకవర్గంలో జోరుగా సాగింది. గొర్రెల మండి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎండి గోపి, పశు సంవర్ధక శాఖ జెడి బేబి రాణి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఎంపిపి డి ప్రకాశం, టీడీపీ నాయకులు బేరి పుల్లారెడ్డి, చెంచిరెడ్డి, హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, శ్రీను, నంబుల వెంకటేశ్వర్లు, నంబుల కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

**ఐదు హామీల పై ఎమ్మెల్యే ఉగ్ర దృష్టి :** గత ఎన్నికలకు ఏడాది ముందు బ్రహ్మం గారి తిరునాళ్ళ సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలో ఐదు ప్రధాన సమస్యలున్నాయని అప్పట్లో ప్రస్తుత ఎమ్మెల్యే ఉగ్ర అన్నారు. నిమ్జ్, ట్రిపుల్ ఐటి, రైల్వే లైను, వెలిగొండ జలాలు, ఇంటింటికి కుళాయి ఏ ఒక్క పని అప్పటి కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ చేసినా 2024 ఎన్నికల్లో పోటీ చేయనని ఎమ్మెల్యే ఉగ్ర అప్పట్లో సవాల్ విసిరారు. అయితే వాటిలో ఏ ఒక్క హామీని అయినా అమలు చేయాలన్న ఆలోచనే బుర్రాకు లేదు. సవాల్ కు ప్రతి సవాల్ చేయలేని దుస్థితిలో ఉన్నారు. బుర్రా పాలనలో రాజకీయాన్ని వ్యాపారం చేయడంతో పాటు సొంత పార్టీ నాయకుల పైనే అక్రమ కేసులు పెట్టడంతో కనిగిరి నుండి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. పదేళ్ళుగా కనిగిరిలో అభివృద్ధి జరక్కపోవడం, ప్రస్తుతం కనిగిరిలో ఒక్కొక్కటిగా ప్రధాన సమస్యలు పరిష్కారం అవుతుండడంతో స్థానికుడై, చదువుకున్న వ్యక్తి అయితే అభివృద్ధి జరుగుతుందని కనిగిరి ప్రజల్లో చర్చ నడుస్తోంది. గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన ఉగ్ర పాలేటిపల్లి రిజర్వాయర్, టుబాకో బోర్డు, పెదఅలవలపాడు వద్ద పాలేటి పై బ్రిడ్జి నిర్మించి అప్పట్లో ప్రజల ప్రశంసలు పొందారు. అనంతరం 2014 తర్వాత కనిగిరిలో అభివృద్ధి నామమాత్రం అని చెప్పవచ్చు. ఈ పరిస్థితుల్లో అభివృద్ధే తన అజెండా అని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర పని చేస్తుండడంతో పార్టీలకు అతీతంగా అందరూ హర్షిస్తున్నారు.

## జిల్లాను రోడ్డు ప్రమాదాల రహితంగా మార్చేందుకు నిరంతర కృషి చేస్తాం

### ప్రజా భద్రత దృష్ట్యా వ్యవసాయ కూలీలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసేలా చొరవ చూపిన ప్రకాశం జిల్లా పోలీసులు

### జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 20)**

రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల్లో భాగంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు మార్కాపురం సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా సోమవారం మార్కాపురం పరిసర ప్రాంతాల్లో పలు పనుల సీజన్ నేపథ్యంతో వ్యవసాయ కూలీలు ఆటోలు, ఇతర సరుకు రవాణా వాహనాల్లో ఓవర్ లోడ్‌తో వెళ్తూ అదుపుతప్పి ప్రమాదాలకు గురై ప్రాణాలు హరిస్తున్నాయన్న ఆవేదనతో రవాణా శాఖ అధికారులతో మాట్లాడి 8 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. జిల్లా పోలీసులు రోడ్డు భద్రత నియమాలపై (తరువాయి 4లో...)



## అట్టహాసంగా ఎమ్మెల్యేదామచర్ల జన్మదిన వేడుకలు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)**

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారీ ఏర్పాట్ల మధ్య అభిమానుల సందడి మధ్య ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు జన్మదిన వేడుకలు గతం కంటే కనివిని ఎరుగని రీతిలో అట్టహసంగా (తరువాయి 4లో...)

## ఆ భూమి ఆక్రమించిందే..!

### చింతలపాలెం గ్రామ భూమిపై అధికారుల విచారణ

### వైసిపి జిల్లా మహిళా నేత భూమి ఆక్రమణ అని తేల్చిన రెవెన్యూ అధికారులు

### కబ్జా నుంచి ప్రభుత్వ భూమిని కాపాడిన అధికారులు




**(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జనవరి 20)**

అందిన కాడికి దోచుకోవడంలో భాగంగా ప్రభుత్వ భూముల కబ్జాలకు పాల్పడిన వైసీపీ జిల్లా మహిళా నేత వ్యవహారాన్ని జరుగుమల్లి మండల రెవెన్యూ అధికారులు బ్రేక్ వేశారు. ఆదివారం షణ్ముఖ వెలుగు దినపత్రికలో "రెచ్చిపోతున్న భూ కబ్జాదారులు" అనే శీర్షిక వెలువడింది. ఈ కథనం పై జిల్లా కలెక్టర్ స్పందించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాలతో ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం జరుగుమల్లి మండలం, చింతలపాలెం గ్రామ సచివాలయ పరిధిలోని సర్వే నంబర్ 307 లోని 11.84 ఎకరాల భూమి పై క్షేత్ర (తరువాయి 4లో...)

# అట్టహాసంగా ఎమ్మెల్యే దామచర్ల జన్మదిన వేడుకలు



జరిగాయి. దారి పొడుగునా దామచర్లకు పార్టీ కార్యకర్తలు నీరజనాలు పలికారు. అద్దంకి బస్టాండ్‌లోని మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహం వద్ద క్రేన్ ద్వారా భారీ గజమాలతో దామచర్ల జనార్ధన్ వారి సతీమని నాగసత్యలత, కుమార్తె అనీషా లక్ష్మీ లకు గజమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ సామజిక సంఘాలు పెద్ద ఎత్తున ఆయనకు పుష్పగుచ్చాలిచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. పార్టీ క్యాడర్ పకడ్బందీగా ఏర్పాటు చేసి ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా జన్మదిన వేడుకలు సజావుగా జరిగేందుకు కృషి చేశారు.జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ పుట్టినరోజు వేడుకలకు హాజరయ్యారు. పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లు 50 కేజీల తో వేదికపై ఏర్పాటు చేసిన కేక్ ను దామచర్ల జనార్దన్ చేత కట్ చేయించారు. పుట్టినరోజు వేడుకను ఒంగోలు నగర పార్టీ అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిపించారు. ముస్లిం మైనారిటీ, బిసి, ఎస్సీ, ఎస్టీ వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, దివి శివరాం జనార్దన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి భారీగా ప్రజలు, కార్యకర్తలు హాజరయ్యారు. పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.












## మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేయాలి







**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 20)** సియస్ పురం మండలం మిట్టపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానాన్ని సోమవారం తిరుపతి దేవదాయ ధర్మదాయ శాఖ మల్టీజోన్ 2 ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ సందర్శించారు. వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానమునకు సంబంధించిన పలు రికార్డులు పరిశీలించి బహిరంగ వేలంపాటల బకాయిల గురించి పరిశీలించి, తక్షణమే బకాయిలు వసూలు చేసి దేవస్థానమునకు జమ చేయాలన్నారు. అదేవిధంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా మహాశివరాత్రి బ్రహ్మోత్సవములకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, కొమ్మినేని వెంకటరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటింగ్ ప్రక్రియ పై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు



**(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 20)**
స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈవో మాల్యాద్రి అధ్యక్షతన సోమవారం ఎన్నికల ఓటింగ్ ప్రక్రియపై మండల స్థాయి వ్యాసరచన, వక్తృత్వ,క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ నెల 25న నిర్వహించనున్న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు పాఠశాలలు,కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దార్ కిరణ్ మాట్లాడుతూ విద్యావంతులు ఎన్నికల ఓటింగ్ సరళిపై సమాజంలో విస్తృత అవగాహన కలిగించాలన్నారు. ఓటింగుకు సమానమైనది ఏదీ లేదని, ఓటును ప్రజల ఆయుధంగా అభివర్ణిస్తూ, ఓటు ప్రాముఖ్యతను వివరించారు. మండల స్థాయిలో విజేతలైన విద్యార్థులు ఈనెల 21న నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎంఆర్వో.కిరణ్, ఎంఈవో.మాల్యాద్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిఆర్పీ,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## దామచర్ల జనార్ధన్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మద్దిపాడు మండల మాజీ తెలుగు యువత అధ్యక్షుడు పి యస్ ఆర్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)** ఒంగోలులోని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల, ఒంగోలు అభివృద్ధి ప్రదాత అయిన దామచర్ల జనార్ధన్ పుట్టినరోజు సందర్భంగా టిడిపి జిల్లా కార్యాలయంలో జనార్ధన్‌ని కలిసి కేక్ కట్ చేయించి, పుష్పగుచ్చం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి మద్దిపాడు మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్). శ్రీనివాసరావు మాట్లాడుతూ దామచర్ల మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని అలాగే ఒంగోలులో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, ఒంగోలు నగరాన్ని సుందరీ కారణంగా తీర్చిదిద్దే ఏకైక నాయకుడు దామచర్ల జనార్ధన్ అని అన్నారు.





## జిల్లాను రోడ్డు ప్రమాదాల రహితంగా మార్చేందుకు నిరంతర కృషి చేస్తాం

వాహనదారులతో పాటు పట్టణ, గ్రామ ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. పోలీసులు స్థానిక ఆటో స్టాండ్‌లు, ట్రక్ యూనియన్ కార్యాలయాలు మరియు మినీ గూడ్స్ వాహనాల స్టాండ్‌లలో డ్రైవర్లకు ఓవర్ లోడింగ్ వలన కలిగే రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమ నిబంధనలు మరియు మోటార్ వాహనాల చట్టాలపై అవగాహన కల్పిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాల్లో పరిమితి మించి ఓవర్ లోడింగ్ చేసినా సరుకు రవాణా వాహనాల్లో ప్రజారవాణా చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజా భద్రత దృష్ట్యా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడంలో చొరవ చూపిన మార్కాపురం డిఎస్పీ యు. నాగరాజు, సీఐ సుబ్బారావు, ఎంఈవీఐ మాధవరావు, డీఎం నరసింహులు, ఎస్ఐలు సైదు బాబు, అంకమ్మ రావు, రాజమోహన్ రావుపై వ్యవసాయ కూలీలు హర్షం వ్యక్తం చేసారు.

## పోర్టుల అభివృద్ధి పై సమీక్ష

పుష్పగుచ్చం అందచేశారు. ఈ సమీక్ష సమావేశం నందు దామచర్ల సత్య ,మంత్రి ముందు పలు కీలకమైన ప్రతిపాదనలు గురించి చర్చించారు. గోడౌన్‌ల దీర్ఘకాలిక లీజులు, తాత్కాలిక లీజులు, లీజులు పొడిగింపు పై సమీక్షించారు. పెదగంజం దగ్గర నౌకాశ్రయం నిర్మాణానికి సాధ్యా సాధ్యాలను పరిశీలించడం, ఫిషింగ్ ల్యాండింగ్ సెంటర్లు 6 ప్యాకేజీలుగా విభజించి టెండర్లు పిలవడం, ఫేస్ 2 నందు 6లో కాస్ట్ ఫిషింగ్ హార్బర్ నిర్మించడం మీద సమీక్షించారు. పులికాట్ సరస్సు యొక్క మౌత్ ఓపెనింగ్ కు కావాల్సిన నిధుల మీద చర్చించారు. మంత్రి పలు ప్రతిపాదనలు మీద సానుకూలంగా స్పందించారు. ఈపీసీ పద్ధతిలో చేపట్టిన 3 పోర్ట్‌ల ప్రగతిని సమీక్షించి త్వరతగిన ఆయా పోర్టులను పూర్తి చేయాలని ఆదేశించారు.





షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

రెచ్చిపోతున్న భూకబ్జాదారులు

పర్యవేక్షణ చేయని రెవెన్యూ అధికారులు

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జనవరి 18)
రెవెన్యూ అధికారుల అండదండలతో భూకబ్జాదారులు రోజు రోజుకీ రెచ్చిపోతున్నారు. ల్యాండ్ సీలింగ్‌లో ప్రభుత్వపరమైన భూమిని వైసీపీ జిల్లా మహిళా నేత వశ పరుసుకోవటం మండల పరిధిలో హాట్ టాపిక్ అయింది. 1982లో సీసీ నెం.2713/కెడికె/75 ఉత్తర్వుల ద్వారా అప్పటి కందుకూరు రెవిన్యూ డివిజనల్ అధికారి జరుగుమల్లి మండల పరిధిలోని చింతలపాలెం గ్రామపంచాయతీ 307 సర్వే నంబర్‌లోని 11 ఎకరాల 84 సెంట్ల భూమిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ మాజీ మంత్రి నలమోతు చెంచురామ నాయుడు కుటుంబానికి చెందిన భూమిని సీలింగ్‌లో తీసుకున్నారు. అప్పటి నుండి భూ యజమానులు కోర్టుకి వెళ్లడం తో ప్రభుత్వ పరిధిలోనే భూమి ఉంది. ఆ భూమి పై వైకాపా జిల్లా మహిళా నేత కన్నుపడటంతో గత ప్రభుత్వ పోకడలకు గుర్తింపు గా కబ్జా ప్రయత్నాలు ఈ ప్రభుత్వంలో కూడా మొదలు పెట్టింది. గత ప్రభుత్వంలో చక్రం తిప్పిన సదరు వైసీపీ జిల్లా మహిళా నేత భారీ స్కెచ్ వేసి భుదోపిడికి తెర లేపారు. ఒక్కో ఎకరా భూమి 30 నుంచి 40 లక్షలు ఉండటంతో మొత్తం భూమి విలువ 5 కోట్ల పైనే ఉండటంతో గత ప్రభుత్వ అండతో రికార్డులు తారుమారు చేసివుండొచ్చని ప్రజలు చర్చించుకుంటున్నారు. మండల స్థాయి రెవెన్యూ అధికారుల అండతో కబ్జా చేసి, భూమికి యజమాని కావాలని చేసే ప్రయత్నంలో ఆలస్యంగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. గత ప్రభుత్వంలో జరిగిన రీ సర్వే ప్రోగ్రాం తాలూకు అక్రమాలలో ఈ భూమిని సైతం హక్కు కల్పించుకొన్నారేమోనని గ్రామస్థులు (తరువాయి 4లో...) జరుగుచున్నదని, ఇటీవల నూతనంగా ఇళ్ళ

www.shanmukhavelugu.com
19 Jan 2025 - Page 3

# ఆ భూమి ఆక్రమించిందే..!

స్థాయిలో జరుగుమల్లి మండల రెవెన్యూ అధికారులు జరిపిన విచారణలో నిజాలు వెలుగు చూశాయి. చింతలపాలెంలో ఈ భూమిని నాటి అధికార బలంతో స్థానిక వైసిపి జిల్లా మహిళా నేత అక్రమంగా ఆక్రమించి తన సొంత ఆస్తిగా ప్రకటించి స్వాహా చేయడాన్ని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీని పై స్పందించిన సంయుక్త కలెక్టర్ స్థానిక అధికారులను ఆదేశించడమే కాక, స్వయంగా విచారణ చేపట్టారు. సదరు విచారణ సమయంలో ఈ భూమి ఆక్రమణదారులు తన వైపు నుంచి సరైన డాక్యుమెంట్లను సమర్పించ లేకపోవడంతో ఆశ్చర్య పోవడం అధికారులు వంతైంది. విచారణ సందర్భంగా ఆక్రమణదారులు తగిన పత్రాలు సమర్పించక పోవడంతో రెవెన్యూ అధికారులు ఈ భూమి ప్రభుత్వ భూమి అని ప్రకటించారు. ఈ భూమి ప్రభుత్వ భూమిగా శాశ్వత బోర్డు పెట్టాలని సంయుక్త కలెక్టర్ ఆదేశించినట్లు తెలిసింది. జిల్లాలో ఎక్కడయినా, ఎవరైనా సరైన డాక్యుమెంట్ల లేకుండా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే స్వాధీనం చేసుకోవడంతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకుంటామని సంయుక్త కలెక్టర్ హెచ్చరించారు.

# విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)**

జిల్లాలో విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కారం కోరుతూ ఏఐటియూసి నగర సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ వారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, జిల్లా కలెక్టర్‌కి సోమవారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, ఏపీవీఎంఆర్ మీటర్ రీడర్స్ జిల్లా కార్యదర్శి సిద్దయ్య అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో మీటర్ రీడర్స్ రాష్ట్రఅధ్యక్షులు. రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో 15ఏళ్ల నుంచి 250మంది మీటర్ రిడర్స్ గా పని చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన స్మార్ట్ మీటర్స్ వల్ల ఏండ్ల తరపడి పని చేస్తున్న రిడర్స్‌కి ఉపాధి దెబ్బ తింటుందని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఏఐటీయూసీ నగర నాయకులు శ్రీరామ శ్రీనివాసరావు మాట్లాడుతూ మీటర్స్ కు యాజమాన్యం నిర్ణయించిన పీస్ రేటు పట్టణ పరిధిలో 3.63 పైసలు,గ్రామీణ ప్రాంతలలో 3.83 పైసలు ఇస్తామని చెప్పిన కాంట్రాక్టర్ లు సక్రమంగా చెల్లించడం లేదని, ప్రతినెలా మొదటి వారంలో వేతనాలు చెలించాలని, ప్రభుత్వం జీతాలు చెల్లించేలా, వారు పని చేస్తున్న సంస్థలోనే, ఉపాధి కల్పంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.





ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి, కొత్త కోట వెంకటేశ్వరావు గారు మాట్లాడుతూ ఎల్లతరబడి విద్యుత్ సంస్థకు ఆదాయాన్ని పెంచల పని చేసిన వారిని కడుపుకొట్టడం సరి కాదని వారికీ ప్రత్యామ్నాయగా సంస్థలోనే అర్హతలను బట్టి ఉపాధి కల్పించాలని కోరారు. యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివారెడ్డి మాట్లాడుతూ రీడర్స్ న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయకపోతే రాబోయే రోజుల్లో కలసి వచ్చే సంఘాలను కలుపు కొని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చెప్పడతామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వర్కిం ప్రెసిడెంట్ అనిల్ కుమార్. సతీష్ కుమార్, బి.నారాయణ. డి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బోల్తాపడిన బొలెరో వాహనం ఏడుగురు కూలీలకు గాయాలు



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, జనవరి 20)**

సోమవారం ఉదయం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో దూపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని దీవెపల్లి గ్రామం వద్ద మంత్రాలయం నుంచి గుంటూరుకు వలస కూలీలు ప్రయాణిస్తున్న బొలెరో వాహనం టైర్ ఎక్సల్ బ్రేక్ అవడంతో బోల్తా పడింది. వాహనంలో ప్రయాణిస్తున్న సుమారు 7 మంది కూలీలకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్సులో వైద్యం నిమిత్తం మార్కాపురం గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు ఆదేశాల మేరకు దూపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎనిబేర అనూష క్షతగాత్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్పందిస్తూ ఈ ఘటన తీవ్రంగా కలచి వేసింది అని తెలిపారు. అలాగే కూలీలు ప్రయాణిస్తున్న వాహనాల విషయంలో జాగ్రత్తలు వహించాలని, పరిమితి మించి ప్రయాణికులు ఎక్కించవద్దు అని కోరారు.

# ఎమ్మెల్యే జనార్దన్‌కు శుభాకాంక్షలు తెలిపిన టీఎన్‌టీయూసీ తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)**

ప్రజానాయకుడు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు పుట్టినరోజు సందర్భంగా ఒంగోలు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఆఫీస్‌లో టీఎన్‌టీయూసీ తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎమ్మెల్యే జనార్ధన్ రావుతో కేక్ కటింగ్ చేయించి శాలువాతో సత్కరించి, ప్రియతమ నాయకుడు దామచర్ల జనార్దన్‌రావుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు, విద్యుత్ కార్మిక సంఘం ఏపీడీసీఎల్ డిస్కం కార్యదర్శి మోటుపల్లి శ్రీరామమూర్తి, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి, చుండూరు వెంకటేశ్వర్లు తెలుగునాడు విద్యుత్ ప్రకాశం జిల్లా ప్రధాన అధ్యక్షుడు మధుసూదన్ కార్యదర్శి శేషుకుమార్ ఒంగోలు డివిజన్ కార్యదర్శి దేవ్ బ్రహ్మాజీరావు షబ్బీర్, రామకృష్ణ పాల్గొని తదితరులు పాల్గొని ప్రియతమ నేత, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పాఠశాలకు ఫ్లోర్ మ్యాట్స్ బహూకరణ

**(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 20)**

స్థానిక బోర్డ్ స్కూల్ విద్యార్థులకు, అదే స్కూల్లోని అంగన్వాడీ కేంద్రానికి పట్టణానికి చెందిన దాత ఆరవీటి రమేష్ బాబు చాపలను బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వరికుంట్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ఉపయుక్తమైన వస్తు సేవలను అందించడం దాతల ఔన్నత్యాన్ని ఇనుమడింపజేస్తుందని, సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రంలో సిఆర్పీ మురళీమోహన్, ఐఈఆర్పీలు ఈశ్వరి, అరుణ్ కుమార్, అంగన్వాడీ కార్యకర్త రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.



# చలువాది నాగేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గోశాల కమిటీ సభ్యులు

## చలువాది నాగేశ్వరరావు సేవలు మరువరానివి



**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జనవరి 20)**

ఫెరల్ మినరల్ మైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రీ వరలక్ష్మి ఎక్స్పోర్ట్స్ చైర్మన్ చలువాది నాగేశ్వరరావు సేవలు మరువరానివని పలువురు కొనియాడారు. మద్రిపూడి లో శ్రీ లక్ష్మీనరసింహస్వామి గోశాల వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో కీర్తిశేషులు చలువాది నాగేశ్వరరావు జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వర్గీయచలువాది నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు మాట్లాడుతూ మద్రిపూడి కొండపై లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఏర్పాటుచేసిన లక్ష్మీనరసింహస్వామి గోశాల వృద్ధాశ్రమం ఏర్పాటు లో ఆయన చేసిన సేవలు ఎనలేని వని గుర్తు చేశారు. గోశాల నిర్వహణకు ప్రతినెల ఆయన ఆర్థిక సహాయం అందిస్తూ గోశాల అభివృద్ధి కొరకు కృషి చేశారని కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో రేగుల వీరనారాయణ, తుళ్లూరి వెంకట నరసింహారావు, సారెడ్డి పుల్లారెడ్డి, సా రెడ్డి యోగి రెడ్డి, గోపవరపు జయరామిరెడ్డి, ఈదుమూడి రవి ప్రసాద్, గొంటు నర్సారెడ్డి, ఈ గురుబ్రహ్మం, పువ్వాడ వెంకటేశ్వర్లు, గొంటు ఏడుకొండలు, పాలగిరి రమణారెడ్డి, దేవరపల్లి సుబ్బారెడ్డి, సారెడ్డి నరసింహారెడ్డి, రాములు గురవయ్య, గోశాల కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.



# ఎమ్మెల్యే దామచర్లకు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వైసీ యోగయ్యయాదవ్






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)**

ఒంగోలులో ఎన్డీఏ కూటమి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు పుట్టిన రోజు సందర్భంగా బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వైసీ యోగయ్యయాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గజమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మాకినేని అమరాసింహ, మరో ఉపాధ్యక్షుడు రాయపాటి అజయ్ కుమార్, ఒంగోలు అసెంబ్లీ కో కన్వీనర్ ఐ సీతారామయ్య, పి తిరుమల, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విజయరావు, బిజెపి జిల్లా కార్యదర్శి సత్యవతి, టి ఆషారావు, లలిత, శ్రీలక్ష్మి, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు పి మోజే, ఆచారి, వై శిరీష్, మద్దిపాడు మండల అధ్యక్షుడు వెంకట రమణ, పాలేటి మురళి, కొత్తపట్నం మండల అధ్యక్షుడు ఎల్లమంద, సునీల్, నన్నెపోగు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జనార్ధన్‌కు శుభాకాంక్షలు తెలిపిన కమ్మ సేవా సంఘం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)**



కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ ఆధ్వర్యంలో సంఘ నాయకులతో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జ్ఞాపకను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజు అత్యంత ఘనంగా పక్షుల పండుగ

## సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవలి విజయ శ్రీ



**(షణ్ముఖ వెలుగు, దొరవారి సత్రం, జనవరి 20)**

తిరుపతి జిల్లా దొరవ సత్రం మండలంలోని నేలపట్టు కనుల విందు చేస్తున్న, ఫ్లెమింగో బర్డ్స్, పెలికాన్(గూడబాతు), నారాయణ పక్షులు, నీటి కాకులు, పెయింటెడ్ స్టార్క్, ముక్కు కొంగలు లాంటి అనేక పక్షి జాతులు మూడో రోజు ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 జరగనుంది. ఐదేళ్ల తర్వాత జరుగుతున్న ఈ వేడుకలకు ప్రకృతి,సంస్కృతి, జీవవైవిధ్యాల మహోత్సవంగా జరగనున్నాయి. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ఐదు ప్రాంతాల్లో ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ ఫెస్టివల్ ద్వారా పక్షుల అభయారణ్యం గురించి అవగాహన కల్పించడం,రాష్ట్రానికి పర్యాటకులును రప్పించడం, అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుని సుదీర్ఘకాలం తర్వాత జరగనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మూడవ రోజు పాల్గొన్న దొరవారి సత్రం మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, తహసీల్దార్ శైల కుమారి, ఎంపీడీవో గోవర్ధన్, ఎస్ఐ అజయ్ కుమార్ నేలపట్టుకి మరుమూలనైన ప్రాంతాల నుంచి విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. అక్కడ జరిగిన డాన్స్ ప్రోగ్రామ్స్, అన్ని ప్రోగ్రాంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు స్వామినాథన్ సూచనల మేరకు ధరలు నిర్ణయించాలి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)**

రైతు ఉత్పత్తులకు డాక్టర్ స్వామినాథన్ సూచనల ప్రకారం ధరలు నిర్ణయించి, చట్ట బద్ధ హామీ ఇవ్వాలని, ఒక పర్యాయం రైతు రుణమాఫీ చేయాలని, వ్యవసాయ పంప్ సెట్లకు స్మార్ట్ మీటరులు బిగించరాదని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న రైతునేత జగ్జిత్ ఆరోగ్యం- సింగ్ దల్లేవాల్ ఆరోగ్యం రోజు రోజుకు క్షీణిస్తున్నది. పంజాబ్, హరియాణాల్లోనే గాక దేశవ్యాప్తంగా సోమవారం పార్లమెంట్ సభ్యులకు ఈ మెయిల్ కార్యక్రమం జరిగింది. ప్రకాశం భవన్ వద్ద ఎస్‌కేఎం, ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ మెయిళ్ళు పంపే కార్యక్రమం నిర్వహించారు. పైన పేర్కొన్న డిమాండ్ల గురించి ప్రభుత్వంతో చర్చించడానికి 2 రోజుల క్రితం వరకు మూసుకు పోయిన తలుపులు తెరచు కొన్నదానికి నిదర్శనంగా కేంద్ర వ్యవసాయ శాఖ జాయింట్ సెక్రటరి ఫిబ్రవరి 14న చండీగడ్లో రైతుల తో చర్చాలకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నదని తెలిపారు. దీనిని ఎస్‌కేఎం సానుకూలంగా స్పందిస్తూ రైతుల డిమాండ్లు మళ్ళీ గుర్తుచేస్తూ ప్రభుత్వం పరిష్కరించే దిశగా వ్యవరించేట్లు చూడమని పార్లమెంట్ సభ్యుల ఒత్తిడి చేయమని చేయాలని వీరికి ఈ మెయిళ్ళ ద్వారా విజ్ఞప్తి చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఎస్‌కెఎం ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, కొత్తకోట వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ, దడాల సుబ్బారావు వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షుడు జి శ్రీనివాసులు సీఐటీయూ, ఎంఎస్ సాయి ఏఐఎఫ్‌టీయూ, వడ్డె హనుమారెడ్డి ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, చొప్పరజాలయ్య ఐఎఫ్‌టీయూ, బి పద్మ పీవోడబ్ల్యూ, కంకణాల ఆంజనేయులు కార్యదర్శి వ్యవసాయ కార్మిక సంఘం, పమిడి వెంకటరావు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి, బాలకోటయ్య కౌలు రైతుసంఘ జిల్లా కార్యదర్శి, లలిత కుమారి ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, పరిటాల కోటీశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రైతుకూలిసంఘ సహాయ కార్యదర్శి, కోడూరి నాంచార్లు అఖిలభారత రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, యు ప్రకాశరావు, సీనియర్ నాయకుడు, జుజ్జూరి జయంత్ బాబు జిల్లా అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, చీకటి శ్రీనివాసరావు సిఐటియు, పిన్నికి శ్రీనివాసరావు, అభ్యుదయ వాది, పోలవరపు సీతారామయ్య ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, లింగ ఆంజనేయులు, గెద్దల శాంసన్, తదితరులు పాల్గొన్నారు.

# హద్దు మీరితే తాటతీస్తా

## - ఎస్ఐ నరసింహారావు - ప్యాసింజర్ ఆటో వాహనదారులకు హెచ్చరించిన ఎస్ఐ

(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 20)

ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు నల్లకాల్వ, తురిమెళ్ల గ్రామాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని తిరిగే ఆటో వాహనదారులకు కంభం ఎస్సై నరసింహారావు తీవ్రంగా హెచ్చరించారు. ఎన్నోసార్లు నచ్చజెప్పినా మీరు మీ ఇష్టానుసారంగా మమ్మల్ని ఎవరు ఏమీ చేయలేరు అనే విధంగా ప్రవర్తిస్తున్నారని, మంచిగా చెప్పినప్పుడు వినకపోతే తాటతీస్తానని కేసులు పెడితేనే భయపడతారా అంటూ కేవలం మీరు మీ స్వార్థంకోసం ఎక్కువ డబ్బులు వస్తాయి అని ఇంతమందిని ఎక్కిం చుకుంటున్నారే పొరపాటున ఏదైనా ప్రమాదం జరిగితే తరువాత ఎంతమంది భాదపడతారో తెలియదా అంటూ ఇకపై ఇలాగే ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే ప్రయాణికులతో మీరు కూడా కనీసం జాగ్రత్త అనేది లేకుండా ఒక్కరోజు కూలీ కోసం ఆశపడి ఎలాపడితే అలా ఇంతమంది ప్రయాణిస్తున్నారే పొరపాటున అధికలోడు వలన ఆటో అదుపుతప్పితే మీ పరిస్థితి ఏమిటని ప్రతిరోజూ ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నా చూస్తూ కూడా ఎలా వెళ్ళగలుగు తున్నారని, ఏదైనా ప్రమాదం జరిగి మీరు ఆసుపత్రుల పాలయితే ఇంట్లో మీకోసం ఎదురుచూస్తున్న మీ పిల్లల పరిస్థితి ఏమిటని, మీరు క్షేమంగా ఇంటికి చేరితేనే మీరు మీ కుటుంబాన్ని పోషించుకోగలుగుతారని ఇకపై ఎప్పుడు ఇలా ప్రయాణించవద్దని ప్రయాణికులకు ఎస్ఐ నరసింహారావు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే దామచర్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కందుకూరు టీడీపీ నాయకులు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 20)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కి కందుకూరు తెలుగుదేశం పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఎప్పుడు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలిపారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ ప్రధాన కార్యదర్శి. ముచ్చు శ్రీనివాసరావు, ఉన్నం వీరస్వామి పాల్గొన్నారు.







# మంచి చదువుతో బంగారు భవిష్యత్తు ఉప సర్పంచ్ యాదాల

(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 20)

పామూరు పట్టణంలోని కనిగిరిలోని గవర్నమెంట్ హై స్కూల్ నందు 2023-24 సంవత్సరంలో పదో తరగతిలో 565 పైన మార్కులు వచ్చిన వాళ్ళకి పదివేల రూపాయలు గల రెండు గోల్డ్ కాయిన్స్ ఇస్తానని పామూరు ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ చెప్పారు. అందుకు గాను సోమవారం 565 పైన వచ్చిన ఇద్దరు విద్యార్థులకు గోల్డ్ కాయిన్స్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ గుతి కొండెయ్య, స్కూల్ హెడ్ మాస్టర్ రామస్వామి, మంచికంటి మధుసూదన్‌రావు, షేక్ జిలని, షేక్ నాయబ్ రసూల్, ఓగురి కొండల్, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





# ఖోఖోలో ప్రతిభ కనబరిచిన వారికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ మాగుంట



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)

ఖోఖోలో తొలి ప్రపంచ కప్‌లో భారతదేశం తరపున సత్తా చాటి ప్రపంచ కప్ టైటిల్ సొంతం చేసుకున్న భారత పురుషుల , మహిళల జట్లకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట





శ్రీనివాసులురెడ్డి, యువనాయకులు మాగుంట రాఘవరెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రపంచ కప్ టైటిల్‌కు భారతదేశం నుండి ప్రాతినిధ్యం వహించిన ప్లేయర్స్‌లో మన ఉమ్మడి ప్రకాశం జిల్లా నుండి ఎంపికై అద్భుత ప్రదర్శనతో తన ప్రతిభను కనబరిచిన శివారెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మన జిల్లా నుండి భారతదేశం తరపున ప్రపంచ కప్‌కు ఎంపిక కావడం మన రాష్ట్రానికే గర్వకారణమన్నారు. శివారెడ్డి అంతర్జాతీయ స్థాయిలో ఇంకా రాణించి మన జిల్లా కు ఇంకా మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటూ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సహకార ఉద్యోగుల నిరసన

### తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)

అతి తక్కువ జీతంతో పనిచేస్తూ అనేక ఆర్థిక ఇబ్బందులకు ఇబ్బందులకు గురవుతున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఉపాధ్యక్షులు ఆర్ సత్య శివశంకర్ అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలను ఇతర బెనిఫిట్‌లు అమలు చేయాలని, పోయిన ఏడాది మార్చి నుండి జరపవలసిన వేతన సవరణ జరిపించాలని, వేతన సవరణ జరిగే లోపు మధ్యంతర భృతి ఐఆర్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనేక సమస్యలను వారు ఏకరువు పెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వి మనోజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి జి రామాంజిరెడ్డి, కోశాధికారి బి కార్తీక్‌రెడ్డి, స్టేట్ కమిటీ మెంబర్ కృష్ణ చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ని అవమానిస్తారా

## బొల్లెద్దుల మరియా బాబు ఫిర్యాదు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 20)

మాచర్ల పట్టణంలోని అంబేద్కర్ మున్సిపల్ పార్క్ ప్రహరీ గోడ చుట్టూ మూత్ర విసర్జన చేస్తూ తోపుడుబండ్లను అడ్డుగా పెడుతూ ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని మాచర్ల పట్టణ అధ్యక్షులు బొల్లెద్దుల మరియా బాబు మాచర్ల పురపాలక సంఘ కమిషనర్ వారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతరత్న జాతీయ పీడిత అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రామ్ అంబేద్కర్ విగ్రహం ఎదురుగా గల మిఠాయి బండ్లు నిర్వహిస్తున్న వారు మరియు కాంప్లెక్స్‌లో వివిధ వ్యాపారాలు కొనసాగిస్తున్న వారు అంబేద్కర్ విగ్రహానికి ఎదురుగా ఉన్న ప్రహరీ గోడకి మూత్ర విసర్జన చేయటం ఆయన్ని అవమానిం చినట్లుగానే భావించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. దళితుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే అంబేద్కర్‌ని అగౌరోపరచటం ఏమిటంటూ పలుమార్లు వ్యాపారులకు తెలియజేసిన వారు లెక్కచేయకుండా అదే విధానాన్ని కొనసాగించటం చర్చనీయాంశంగా మారింది. ఇదే విధానం కొనసాగితే రెండు వర్గాల మధ్య గొడవలకు తావుండే అవకాశం ఏర్పడుతుందని చాలా ఈ సున్నితమైన విషయాన్ని జాగ్రత్తగా పరిష్కరించాలని ఆయన కమిషనర్ ని కోరారు. ఈ సందర్భంగా స్పందించిన మాచర్ల పట్టణ పురపాలక సంఘ కమిషనర్ వెంటనే సిబ్బందిని కేటాయించి మూత్ర విసర్జన జరగకుండా సిబ్బందిని కాపలా పెడతామని ఎట్టి పరిస్థితుల్లో ఇలాంటి సంఘటన జరగకుండా వ్యాపారుస్తులకు సూచిస్తామని ఆయన తెలియజేశారు. అంబేద్కర్ ఒక వర్గానికి సంబంధించిన వ్యక్తి కాదని భారత రాజ్యాంగ నిర్మాత అని జాతి మొత్తం గర్వించదగినటువంటి వ్యక్తి అని ఆయన తెలియజేశారు. వెంటనే సిబ్బందిని కేటాయించి శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించి కాపలా ఉంచుతామని ఆయన వారికి తెలియజేశారు. కమిషనర్ వారికి అర్జీ ఇచ్చిన వారిలో మాచర్ల మండల ఇన్చార్జ్ మాచర్ల రూబెన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాచర్ల డానియల్ మాదిగ, మాచర్ల నిఖిల్ మాదిగ, మాచర్ల రాము మాదిగ, బొల్లెద్దుల శివ మాదిగ, మాచర్ల పవన్ మాదిగ తదితరులు ఉన్నారు.

# పొన్నలూరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీఐ సోమశేఖర్







(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 20)

స్థానిక పోలీస్ స్టేషన్‌ను సోమవారం సీఐ జి సోమశేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్ సిబ్బందికి, స్టేషన్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని, స్టేషన్లోని పలు రికార్డులు, పెండింగ్ కేసు తనిఖీ చేశారు. ఎస్సై అనుక్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ తో సమీక్ష సమావేశం నిర్వహించి పోలీస్ స్టేషన్లో సిబ్బంది యొక్క పనితీరు , పోలీస్ స్టేషన్లో పెండింగ్ కేసులు అన్నీ పూర్తి చేయాలని పేకాట, గంజాయి, అక్రమ మద్యం అమ్మకాలపై నిరంతర నిఘా ఉంచాలని దొంగతనాలు జరగకుండా పోలీస్ అధికారులు రాత్రిళ్లు పెట్రోలింగ్ చేయాలని సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 20)

ఉలవపాడు మండల పరిధిలోని కరేడు పాతాళం వెంకటసుబ్బయ్య శ్రేష్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టియు) ఉలవపాడు మండల శాఖ తరపున పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. మెటీరియల్‌ను పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నట్లయితే మంచి మార్కులు సాధించవచ్చని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేయడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొన్నూరు శ్రీనివాసులు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కోటం గారి బాలేశ్వరరావు అభినందనలు తెలిపారు.

# 26న రిజర్వేషన్లు అనే అంశంపై చర్చ

## 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 20)

జనవరి 26వ తేదీ ఆదివారం నాడు విజయవాడలోని లెమన్ ట్రీ ప్రీమియర్ హెూటల్ నందు రిజర్వేషన్లు అనే అంశంపై చర్చ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో జరుగుతుందని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బీసీల రిజర్వేషన్లు , కాపుల రిజర్వేషన్లు , ఇతర కులాల రిజర్వేషన్‌పై కూడా పూర్తిస్థాయిలో చర్చ జరిగేందుకు రాష్ట్రంలోని ఉపాధ్యాయ విద్యార్థి యువత వివిధ బీసీ సంఘాలు కుల సంఘాలు నాయకులు పాల్గొని చర్చా వేదిక కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. రిజర్వేషన్ శాతం పెంచకుండా బిసి రిజర్వేషన్లలోనే వివిధ వర్గాల ప్రజలకు రిజర్వేషన్ ఇస్తూ సుమారు 60 శాతంగా ఉన్న బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. దీనిని గమనించి బీసీ జనాభా ఎంతో రిజర్వేషన్లు అంత కల్పించాలని గట్టిగా డిమాండ్ చేద్దాం బీసీ మేధావులారా మీ యొక్క ఆలోచన చర్చా వేదికలో వినిపించాలని శ్రీనివాసులు బీసీ మేధావులకు విజ్ఞప్తి చేశారు. మరి ముఖ్యంగా కుల గణాలపై విస్తృతస్థాయిలో చర్చ జరుగుతుందని శ్రీనివాసులు తెలిపారు.



## ప్రజలు ఇచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 20)
నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సోమవారం ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, జిల్లా అధికారులు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజల సమస్యలను అధికారులు వెంటనే పరిష్కారం చేయాలని ఆయన జిల్లా అధికారులను ఆదేశించారు. అలా చేయని పక్షంలో అధికారులపై వేటువేసేందుకు కూడా తప్పదన్నారు.

## ఎమ్మెల్యే దామచర్లను కలిసిన ఒంగోలు అర్బన్ అండ్ రూరల్

మెడికల్ అసోసియేషన్ ఆర్ఎంపీ డాక్టర్లు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)
టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పుట్టినరోజు సందర్భంగా టిడిపి జిల్లా కార్యాలయం లో ఒంగోలు అర్బన్ అండ్ రూరల్ మెడికల్ అసోసియేషన్ ఆర్ఎంపీ డాక్టర్లు దామచర్ల జనార్ధన్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి వెంకటేశ్వర్లు, జి భాస్కరరావు, పి.వి సుబ్బారావు, పివి కృష్ణారావు, పి నాగరాజు, ఎన్ సీతారామయ్య, కె వి సుబ్బారావు, పి రత్నం, నాగమణి, శివ, ఖాజావలి, శ్రీను, సుధాకర్, ఎన్ రమేష్, శాంతి, అనంతమ్మ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే దామచర్లకి జన్మదిన శుభాకాంక్షలు

ఉప్పలపాటి బండ్ల





(షణ్ముఖ వెలుగు, పాము౦రు, జనవరి 20)
ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షుడు ప్రస్తుత ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ జన్మదిన వేడుకలు ఒంగోలు పట్టణ టిడిపి ఆఫీస్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పామూరు పట్టణ టిడిపి యువత అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ ఉప్పలపాటి హరిబాబు, బండ్ల నారాయణ, వారికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

# 26న జరిగే ట్రాక్టర్, బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 20)
జనవరి 26వ తేదీన జరిగే ట్రాక్టర్, బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో రైతు సంఘం నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు పరచాలని, ఢిల్లీ సరిహద్దుల్లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న వారిని కాపాడాలని దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని కేంద్ర ప్రభుత్వం రైతుల డిమాండ్లను పరిష్కరించి, దళయవాదుల ప్రాణాలను కాపాడమని పదేపదే చేసిన విజ్ఞప్తి మేరకు చిట్ట చివరకు ఫిబ్రవరి 14వ తేదీన చర్చలకు కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించడం శుభ పరిణామన్నారు. ఇచ్చిన హామీని రాతపూర్వక హామీని అమలు చేయాలని కోరుతూ జనవరి 26న దేశవ్యాప్తంగా విత్తన చట్టాన్ని అమలు చేయాలని, రైతులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని, 745 మంది పైగా మరణించిన రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, నూతనంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మార్కెటింగ్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్లతో జనవరి 26వ తేదీన టాక్టర్లతో బైకులతో ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. జనవరి 26వ తేదీన జరిగే ట్రాక్టర్లు, బైక్ ర్యాలీల కార్యక్రమంలో రైతులు, రైతు సోదరులు, రైతు కూలీలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ దేశంలో ఉన్న రైతాంగానికి అనుకూలంగా ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పశ్చిమ ప్రాంత ఆశాజ్యోతైన పులుసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు తగిన నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కోటకట్ల రిజర్వాయర్ ను, టీ 5 కాలును త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టిసిఎస్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ మండల కార్యదర్శి నక్కా తిరుపతయ్య, నూర్జహాన్, ఏఐటియుసి నాయకులు ఆవుల యోగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య మిత్రుడిని పరామర్శించిన మంత్రి ఆనం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 20)
స్వల్ప గాయాలతో ఇంటి వద్ద చికిత్స పొందుతున్న తన బాల్య మిత్రుడు కొండా సత్య నారాయణ గుప్తాని నెల్లూరు లక్ష్మీపురంలోని వారి నివాసంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పరామర్శించారు. ఆయనతో కాసేపు ముచ్చటించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. క్షేమంగా ఉండి జాగ్రత్తలు తీసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ప్రతి మహిళ అక్షర జ్ఞానం పొందాలి

ఎంపీడీవో శ్రీనివాసులు




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 20)
మార్కాపురం రూరల్, గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి మహిళ అక్షర జ్ఞానం కలిగి ఉండాలని ఎంపీడీవో శ్రీనివాసులు కోరారు. స్థానిక ఎస్సీబీసీ కాలనీలోని డ్వాక్రా బజారులో ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళల కోసం నిర్వహిస్తున్న ఉల్లాస్ కార్యక్రమంలో స్వచ్ఛందంగా మహిళలకు చదువు నేర్పించేందుకు ముందుకు వచ్చిన ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం వెలుగు ఏపీఎం పిచ్చయ్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ కుటుంబంలో మహిళ చదువుకున్న వ్యక్తి అయితే ఆ కుటుంబం అన్ని విధాల మంచి అభివృద్ధిని సాధిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిర్వహిస్తున్న ఉల్లాస్ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని స్వచ్ఛందంగా మహిళలకు బోధించబోతున్న వాలంటీర్ ఉపాధ్యాయులను కోరారు. మహిళలు చదువు నేర్చుకోవడం వలన సమాజంలో అనేక ఉపయోగాలు ఉన్నాయని వారికి వివరించాలని తెలిపారు. మహిళలకు సులభంగా అర్థమయ్యే రీతిలో ప్రభుత్వం పుస్తకాలను రూపొందించిందని తెలిపారు. ప్రభుత్వం రూపొందించిన ఉల్లాస్ కార్యక్రమం బోధన పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్, ఎంఈఓ రాందాస్ నాయక్, అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్ ఝాన్సీ, సీసీలు నాగయ్య, మనోకుమారి, వీవో ఏలు, వాలంటర్ టీచర్లు పాల్గొన్నారు.

# జిజిహెచ్‌కు డిజెఆర్ ట్రస్ట్ చేయూత

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు జన్మదినం

పురస్కరించుకొని 20 వీల్ చైర్స్, ఐదు స్ట్రెచర్లు అందజేత



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)
ఒంగోలు ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు పుట్టినరోజును పురస్కరించుకొని ఒంగోలు జిజిహెచ్‌కి డీజే ఆర్ ట్రస్ట్ ద్వారా 20 వీల్ చైర్స్, 5 స్ట్రెచర్లు అందజేశారు. వీటిని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు వారి సతీమణి నాగసత్యలత కుమార్తె అనిషా లక్ష్మి ఆసుపత్రికి అందజేశారు. ఈ సందర్భంగా జి జి హెచ్ సూపర్ అటెండెంట్ డాక్టర్ జమున ఆస్పత్రికి మాట్లాడుతూ అత్యవసరమైన వీల్ చైర్స్, స్ట్రెచర్‌లు అందజేసిన దామచర్ల జనార్దన్ రావు కుటుంబానికి ధన్యవాదాలు తెలిపారు. దీంతోపాటు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మీటింగ్ ఉందని త్వరలో దాని ఏర్పాటు చేయమని ఎమ్మెల్యే చెప్పారని తెలిపారు. ఆ సమావేశంలోపు ఆసుపత్రికి కావలసిన అవసరాలు ఏమిటో సమగ్రంగా తనకు తెలియజేయాలని వారు పేర్కొన్నట్లు డాక్టర్ జమున తెలిపారు. ఇంకా మరో 20 వీల్ చైర్స్ అందజేస్తున్నట్లు తెలపడం ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్ కుమార్, రిమ్స్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు, ఆర్ఎంవో చెంచయ్య, సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ మాధవీలత, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు డీజే ఆర్ ట్రస్ట్ చేయూత

- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు

- డిజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ విద్యార్థులకు సర్టిఫికెట్స్ బహూకరణ






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)
పేద విద్యార్థులకు డిజెఆర్ ట్రస్ట్ అండగా ఉంటుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అన్నారు. డీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో భాగంగా పరీక్షల ఉత్తీర్ణులైన విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్స్ అందజేశారు. ఒంగోలు పాటిబండ్ల గోపాలకృష్ణ కళ్యాణ మండపంలో జరిగిన సర్టిఫికెట్స్ ప్రధాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై సర్టిఫికెట్స్ బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు ఉండి ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థులకు డీజే ఆర్ ట్రస్ట్ చేయూతనందిస్తుందని ఆయన పేర్కొన్నారు. సెలెక్ట్ అయిన వందమంది విద్యార్థులకు డీజే ఆర్ ఆ ట్రస్ట్ చేయూతనిస్తుందని వారి పుస్తకాల నుండి ఫీజులు వరకు అన్ని డీజేఆర్ ట్రస్ట్ సహకరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దామచర్ల సతీమణి నాగ సత్య లత, కుమార్తె అనిషా లక్ష్మి సరస్వతి కళాశాలల చైర్మన్ ఏవి రమణారెడ్డి డీన్ సురేష్,అపెక్స్ శివకూటి రెడ్డి తదితరులు పాల్గొని దామచర్ల చేత బర్త్డే కేకును కట్ చేయించారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అర్జీల పై అధికారులు దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)
ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఆర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో నిర్వహించిన " మీ కోసం " కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, కుమార్, విజయ జ్యోతిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. మొత్తం 302 అర్జీలను వచ్చాయి. వీటిని ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. మీ కోసం కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ప్రతి ఒక్క అర్జీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటికి అర్థవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన ఆర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు పెండింగ్ ఉండరాదని అధికారులకు స్పష్టం చేశారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్ లైన్ లో వచ్చిన వినతులను చూడాలని, అలాగే వచ్చిన అర్జీలకు సరైన పరిష్కారం చూపుతూ, రీ ఓపెన్ కేసులు రాకుండా చూడాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# హద్దు మీరి ప్రవర్తిస్తే చర్యలు

### పరిమితికి మించి ఆటోలో ప్రయాణిస్తున్న వారికి అవగాహన
### హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే చర్యలు
### సర్కిల్ ఇన్స్‌పెక్టర్ భీమానాయక్



**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 20)**

ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు పామూరు మండలంలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని తిరిగే ఆటో వాహనదారులను సర్కిల్ ఇన్స్‌పెక్టర్ భీమా నాయక్, ఎస్ఐ కిషోర్ బాబు తీవ్రంగా హెచ్చరించారు. ఎన్ని సార్లు నచ్చజెప్పినా మీరు మీ ఇష్టానుసారంగా మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు అనే విధంగా ప్రవర్తిస్తున్నారని, మంచిగా చెప్పినప్పుడు వినకపోతే తాటతీస్తానని, కేసులు పెడితేనే భయపడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు మీ స్వార్థం కోసం ఎక్కువ డబ్బులు వస్తాయని ఇంతమందిని ఎక్కించుకుంటున్నారని, పొరపాటున ఏదైనా ప్రమాదం జరిగితే తదుపరి ఎంత మంది బాధపడతారో తెలీదా అంటూ ఇక పై ఇలా ప్రవర్తిస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే ప్రయాణికులతో మీరు కూడా కనీస జాగ్రత్త అనేది లేకుండా ఒక రోజు కూలి కోసం ఆశపడి ఎలా పడితే అలా ఇంత మంది ప్రయాణిస్తున్నారని ప్రశ్నించారు. పొరపాటున అధికలోడు వలన ఆటో అదుపు తప్పితే మీ పరిస్థితి ఏమిటి అని, ప్రతి రోజు ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నా చూస్తూ కూడా ఎలా వెళ్తున్నారన్నారు. ఏదైనా ప్రమాదం జరిగి మీరు ఆసుపత్రుల పాలైతే ఇంట్లో మీకోసం ఎదురు చూస్తున్న మీ పిల్లల పరిస్థితి ఏమిటని, మీరు క్షేమంగా ఇంటికి చేరితేనే మీరు, మీ కుటుంబాన్ని పోషించుకోగలరన్నారు. ఇక పై ఎప్పుడు ఇలా ప్రవర్తించొద్దని ప్రయాణికులకు వారు కౌన్సిలింగ్ ఇచ్చారు. అత్యధిక ప్రమాదాలు బైక్ ప్రయాణికులకి జరుగుతున్నాయని, హెల్మెట్ లేకుండా ఇక పై బైక్ మీద తిరిగితే ఉపేక్షించేది లేదని, బైక్ పై ప్రయాణిస్తున్న వారు ఎక్కువ మంది తలకు గాయాలయి మరణిస్తున్నారన్నారు. ఇక పైన హెల్మెట్ ధరించి ప్రయాణించాలని బైకులపై ప్రయాణిస్తున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# పెద్ద వెంకన్నపాలెంలో పశువైద్య శిబిరం





**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 20)**

మండలంలోని పెద్ద వెంకన్నపాలెం గ్రామంలో సోమవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులకు చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధికి చికిత్సలు చేశారు. దీనితోపాటు గొర్రెలలో బొబ్బ వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తగా టీకాలు వేశారు. అనంతరం చౌటపాలెం పశు వైద్య అధికారి శివరామకృష్ణ మాట్లాడుతూ మండలంలో పశు వైద్య ఆరోగ్య శిబిరాలు ఈనెల 20 నుంచి 31 వరకు వివిధ గ్రామాల్లో పశువైద్య శిబిరాలు జరుగుతాయని 20వ తేదీ పెద్ద వెంకన్నపాలెం, 21 ఇప్పగుంట, 22 చౌటపాలెం, 23 చెరుకూరు, 24 తిమ్మపాలెం, 25 మాలపాడు, 27 ముళ్ళమూరి వారి పాలెం, సుంకిరెడ్డిపాలెం, 28 వెంకుపాలెం, 29 కోటపాడు, 30 చెన్నుపాడు, 31 జెడ్ మేకపాడు గ్రామాలలో పశువైద్య శిబిరాలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా శ్రీనివాసులు, కోయ రాంబాబు, గ్రామంలో రైతులు పాల్గొన్నారు.

# వాహనదారులకు ఈ చలానా
# డ్రంక్ అండ్ డ్రైవ్ విధించిన సీఐ టి.వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి వేమన

### పొదిలి చిన్న బస్టాండ్ సెంటర్‌ను ముట్టడించిన సీఐ, ఎస్ఐ

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 20)**

పొదిలి చిన్న బస్టాండ్‌లో సరైన పత్రాలు లేని వాహనాలు ఆపి తనిఖీ చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ ను సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి వమేన నిర్వహించారు. అనంతరం పలువురికి ఈ ఛలానాలు విధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన పత్రాలు లేని వాహనాలు నడపడం నేరమన్నారు. సరైన పత్రాలు లేని వాహనదారులు ఆపి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# వల్లూరు జయప్రకాశ్, రొంగల గోపి శ్రీనివాస్ సత్కారం ఫణిరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 20)**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నెల్లూరు జిల్లా ఎన్నికల పరిశీలకులు వల్లూరు జయప్రకాశ్ , ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపి శ్రీనివాస్, సంస్థాగత నెల్లూరు జిల్లా అధ్యక్షుడి ఎన్నికల సందర్భంగా నెల్లూరుకు విచ్చేశారు. ఈ సందర్భంగా, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యాకసిరి ఫణిరాజు ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ప్రధాన కార్యాలయంలో వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగరాల సురేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోసూరు బాలయ్య గౌడ్, ఉపాధ్యక్షులు రాపూరు ప్రసాద్, జయచంద్ర, గొల్లప్రోలు రవి, శివ, కార్యదర్శులు గుంజి కృష్ణ, సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు గుంజి రాజేష్, దోనిపర్తి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా నాయకులు తమ సంస్థాగత లక్ష్యాలను, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను గురించి చర్చించారు. నాయకుల సేవలను ప్రశంసిస్తూ, పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం అయ్యేలా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# మండలంలో పశువైద్యశిబిరం





**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జనవరి 20)**

పుల్లల చెరువు గ్రామంలోని కమ్మ వారి పల్లిలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాలు అనుసరించి పుల్లలచెరువు మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం పశువైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ పశువైద్య శిబిరంలో గొర్రెలకు నట్టల మందు , షీప్‌పాక్స్ వాక్సిన్ సన్న జీవల రైతులకు ఇవ్వటం జరుగుతుంది. అదే విధంగా దూడలకు నులి పురుగులు మందు తాపించటం, గర్భకోస చికిత్స, అనారోగ్యం గల పశువులను పరీక్షించి మందులను ఇవ్వటం జరుగుతుంది. ఈ రోజు జరిగిన పశువైద శిబిరాన్ని పుల్లలచెరువు ఎంపీటీసీ సభ్యులు రాధాకృష్ణ , నీటి సంఘ అధ్యక్షులు కుమార్ ప్రారంభించారు. పశువైద్య అధికారి డాక్టర్ నాగుల్ మీరా, సిబ్బంది హేమ, అటెండర్ నాగరాజు, ఏహెచ్‌ఏలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జనార్ధన్‌ను శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)**

ఒంగోలు నగరంలో జరిగిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పుట్టినరోజు సందర్భంగా నగరంలోని టిడిపి నాయకులు కొఠారి నాగేశ్వరరావు, బండారు మదన్, ముత్తన శ్రీనివాసరావు, చిరంజీవి, కాలేశా, పప్పు శ్రీనివాసరావు, బాబురావు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొని జనార్ధన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్ల వెంకటరత్నం, బోను దుర్గ, బీరం అరుణ రెడ్డి, కొక్కిలిగడ్డ లక్ష్మి, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, మేరీ రత్నకుమారి, కే. కుసుమ కుమారి, తమ్మిశెట్టి రమాదేవి, నాలం నరసమ్మ, తదితర మహిళా నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.
















# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 20)**

సాధారణ బదిలీల్లో భాగంగా కనిగిరి సబ్ డివిజన్‌కు నూతన డిఎస్పీగా సోమవారం పి సాయి ఈశ్వర్ యశ్వంత్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కనిగిరి సబ్ డివిజన్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్పీకి ఎస్పీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సబ్ డివిజన్ పరిధిలో క్షేత్ర స్థాయిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాల కట్టడి, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన, ఇతర అంశాల పై నిర్వహించాల్సిన విధులు, బాధ్యతల పట్ల డిఎస్పీకి

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# వెలుగొండ ప్రాజెక్టుతో సాగు, తాగునీరు సాధ్యం

## సిపిఎం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 20)

పశ్చిమ ప్రకాశం ఆశాజ్యోతి ప్రజల చిరకాలం కలల ప్రాజెక్టు పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ద్వార మాత్రమే సాగు,తాగునీరు సాధ్యమవుతుందని, ఇలాంటి పోరాటంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని సిపిఎం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. హనుమంతునిపాడు మండలంలో నందనవనం హనుమంతపురం, వేములపాడు, హనుమంతుని పాడు, తురక పల్లె దొడ్డి చింతల తోపాటు పలు గ్రామాల్లో పరిసర ప్రచార జాత నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వెలుగొండ జలాల సాధన కోసం క్లోరైన్ రహిత త్రాగునీరు కోసం ప్రజలందరూ పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.ప్రకృతి పై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులకు నష్టాలు మిగులుతున్నాయి తప్ప వ్యవసాయం ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని అతివృష్టి,అనావృష్టిలు కారణంగా రైతులు తీవ్ర స్థాయిలో అప్పుల పాలవుతున్నారని తెలిపారు. రైతులను నమ్ముకున్న కూలీలు వలసలు వెళ్లిపోతున్నారని రైతులు ఉపాధి కూలీలుగా మారిపోతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో రోజువారి తాగునీరు కూడా డబ్బులు పెట్టి కొనుక్కొని తాగాల్సిన దౌర్భాగ్యం పరిస్థితి దాపురించిందని ఈ పరిస్థితి పోవాలంటే వెలుగొండ ప్రాజెక్టు సకాలంలో పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు 1991లో 1740 కోట్లతో అంచనాత ప్రారంభమైన ప్రాజెక్టు ఈరోజు పదివేల కోట్లు దాటిందని ఇప్పటికే 6400 కోట్లు ఖర్చు చేశారని మరో నాలుగు వేల కోట్లు ఖర్చు చేస్తే తప్ప ప్రాజెక్టు పూర్తయ్య పరిస్థితి లేదని గత ప్రభుత్వాలు వెలుగొండ ప్రాంత ప్రజలను మోసం చేస్తూ వచ్చారని నేటి పాలకులైన సకాలంలో ఎల్లుగొండ ప్రాజెక్టు పూర్తి చేయటానికి అవసరమైన బడ్జెట్ను పూర్తిస్థాయి కేటాయింపు చేయాలని అలాకాకుండా 300 కోట్లు 200 కోట్లు చొప్పున కేటాయిస్తే మరో పది సంవత్సరాలు ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి సమయం పడుతుందని ఈ క్రమంలో బడ్జెట్ అంచనాలు కూడా పెరిగిపోతాయని రాష్ట్రంలో అత్యంత తక్కువ ఖర్చు తో ఎక్కువ ఫలితాలు ఇచ్చేటువంటి ప్రాజెక్టు వెలుగొండ ప్రాజెక్టు అని వివరించారు హనుమంతునిపాడు మండలంలో 39 వేల ఎకరాల పారుదల ఈ ప్రాజెక్టు కింద అత్యంత పారుదలు కలిగిన మండలం గా ఉందని తెలిపారు ఈనెల 23వ తేదీ కనిగిరిలో వెలుగొండ ప్రాజెక్టు సాధన కోసం బహిరంగ సభ జరుగుతుందని ఈ సభకు సిపిఎం పార్టీ అఖిలభారత నాయకులు కామ్రేడ్ బీవీ రాఘవులు హాజరవుతారని ప్రజలందరూ ఈ సభలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో వెలిగండ్ల మండలం సిపిఎం పార్టీ నాయకులు రాయల మాలకొండయ్య, హనుమంతుని పాడు పార్టీ నాయకులు కత్తి ఏవో ఏలియా, రాములు, మంగయ్య, కాసిం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలు పోస్టర్‌ను ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు పువ్వాడి, పశు వైద్యులు సాయి



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 20)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశువర్ధక శాఖ ప్రవేశపెడుతున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పశువులు ఉన్న ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఈ నెల 20 నుంచి 31వ తేదీ వరకు పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తారని ఈ శిబిరాలలో పశు వైద్య చికిత్సలు, గర్భకోస వ్యాధి చికిత్సలు, వ్యాధి నిరోధక టీకాలు, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, పశు అవగాహన సదస్సులు ఉంటాయని. పువ్వాడి వెంకటేశ్వర్లు మరియు పశు వైద్యులు సాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కంబాలదీన్నే రైతు సంఘం అధ్యక్షులు మన్నం రమణయ్య, ఖాదర్ భాషా పశు వైద్య సిబ్బంది మరియు పలువురు టిడిపి నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## కొత్త వెల్లంటిలో 13వ రోజు ప్రారంభమైన గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 20)

కొత్త వెల్లంటి గ్రామంలో కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డికి బ్రహ్మరధం పట్టారు ప్రజలు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతుందని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి.

## టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న సొసైటీ అధ్యక్షులు బూదల్ల వీర రాఘవరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 20)

చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, సొసైటీ అధ్యక్షుడు బూదల్ల వీర రాఘవరెడ్డి శాశ్వత సభ్యత్వం సోమవారం స్వీకరించారు. ఆత్మకూరు నియోజకవర్గం చేజర్ల మండలంలోని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరు గిరినాయుడు సూచన మేరకు శాశ్వత సభ్యత్వం స్వీకరించడం విదితమే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి నివాసంలో ఆయన చేతుల మీదుగా టీడీపీ శాశ్వత సభ్యత్వం స్వీకరించారు బూదల్ల వీర రాఘవరెడ్డి.

## క్లస్టర్ ఇంచార్జిలతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమీక్ష సమావేశం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 20)

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డితో కలిసి తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జిలతో సోమవారం సాయంత్రం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లస్టర్ ఇంచార్జిలందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కార్యకర్తల కష్టనష్టాలపై క్లస్టర్ ఇంచార్జిలు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. స్థానిక డివిజన్‌లో ఏ సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున టిడిపి సభ్యత్వాలు చేయించడంలో క్లస్టర్ ఇంచార్జ్ లతోపాటు టిడిపి నేతలు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు కష్టపడి పని చేశారని వారి పనితీరుపై ప్రశంసలు గుప్పించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో స్థానికంగా ఉన్న సమస్యలను తెలియజేసి అభివృద్ధికి మరింత దోహదపడాలన్నారు. నెల్లూరు నగరంలో దోమల బెడద అధికంగా ఉందని దీనిపై స్థానిక అధికారులతో సమీక్ష సమావేశం ఉంటుందని, అనంతరం దోమల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యల్లో క్లస్టర్ ఇంచార్జిలు అధికారులతో కలిసి పనిచేయాలని సూచించారు.





## డిప్యూటీ సీఎం అనే పదానికి వన్నెతెచ్చిన పవన్ కళ్యాణ్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 20)

పవన్ కళ్యాణ్‌కి డిప్యూటీ సీఎం పదవి వల్ల ప్రత్యేక చరిష్మా రాలేదని మా అభిప్రాయమని పెద్దలు గమనించాలి. గత సంవత్సరాల అనుభవంలో డిప్యూటీ సీఎంలుగా ఎవరున్నారో నాతో పాటు చాలామందికి తెలియని పరిస్థితి. ఈ రోజున దేశం మొత్తం ఏపీ డిప్యూటీ సీఎం గురించి చర్చించే పనిలో ఉన్నారు. ఇంతితై వటుడింతై వామన రూపం లో మహావిష్ణువు ఎదిగినట్టు పవన్ కళ్యాణ్ మరింత ఎదుగుతున్నారు. కావలి జనసేన జెండా ఆవిష్కరణలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల ,కావలి నియోజకవర్గపు జనసేన ఇంచార్జ్ అలహరి సుధాకర్,దగదర్తి మండల ప్రెసిడెంట్ వెంకట్ యాదవ్ ఆధ్వర్యంలో తురిమెళ్ళ గ్రామంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. తాగునీరు ప్రతి ఒక్కరి హక్కు అని ప్రశ్నించిన గొంతుక ఈ రోజు అందరికీ తాగు నీరందించే పనిలో ఉంది. పల్లెల అభివృద్ధి పడాలంటే పల్లె నుంచి నగరానికి కనెక్టివిటీ రోడ్లు మశవేయార.లని ప్రశ్నించిన గొంతుక ఈ రోజు తండాలకు సైతం రోడ్లు వేయిస్తూ ఆదర్శంగా నిలుస్తుంది. విశాఖ హుక్కు ఆంధ్రుడి హక్కు అని నినదించిన స్వరం ఈ రోజు ప్రైవేటీకరణ కాకుండా విశాఖ ఉక్కు ఖర్మం కు కోట్ల రూపాయలు విడుదల చేయించి జాతికే గర్వకారణంగా నిలిచింది. వారి ఆశయ సాధనకు పనిచేస్తున్న జనసేన నాయకులు అందరూ కూడా జవాబు దారి కలిగి ఉన్నారని,ప్రజా సమస్యల పరిష్కార వారదులుగా పని చేస్తున్నారని మరొక్కసారి తెలిపారు.

## బాపట్ల జిల్లాలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి పర్యటన

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 20)

ఐదేళ్ల వైసీపీ హయాంలో కేవలం 1800 కి.మీ మాత్రమే సీసీ రోడ్లు వేశారు. 6 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో 3,750 కి.మీ మేర సీసీ రోడ్లు వేశామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంలో గ్రామాలు కొత్తరూపును సంతరించుకుంటున్నాయి. సంక్షేమ రాష్ట్రానికి ఏపీ కేరాఫ్ అడ్రెస్ గా నిలుస్తోంది. ప్రతీ నెల 64 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు సంక్షేమ పెన్షన్లు అందిస్తున్నాం .రూ. వెయ్యి పెంచడానికి జగన్ కు 5ఏళ్లు పడితే.. చంద్రబాబు ఒక్క సంతకంతో పెంచారు. జగన్ రెడ్డి హయాంలో కొత్తగా ఒక్క ఉద్యోగం పుట్టుకురాలేదు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుంది. జగన్ మోహన్‌రెడ్డి హయాంలో ప్రతీ వ్యవస్థ సర్వనాశనం అయ్యిందని మంత్రి ఎద్దేవా చేశారు.





## పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించవద్దు



(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, జనవరి 20)

రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మద్దిపాడులో ఆటో డ్రైవర్లకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మద్దిపాడు ఎస్సై శివరామయ్య వివరించారు. పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించవద్దని, వెనకవైపున డోర్లు ఓపెన్ చేసి కూర్చోబెట్టరాదని, అదేవిధంగా డ్రైవర్ సీట్ పక్కన ప్యాసింజర్స్‌ను కూర్చోబెట్టరాదని, ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని,తాగి వాహనం నడపరాదని, వెహికల్ సంబంధించి అన్ని డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని తెలిపారు.

## నెల్లూరు వైసీపీ సిటీ కార్యాలయంలో 52వ డివిజన్ నాయకులు, కార్యకర్తల భేటీ





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 20)

నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని 52వ డివిజన్ వైసీపీ సీనియర్ నాయకులు మహబూబ్ భాష ఆధ్వర్యంలో 5వ డివిజన్ వైసీపీ నాయకులు షబ్బీర్, రహీమ్, కాలెమ్మ, మున్నా, భారీ సంఖ్యలో ,కార్యకర్తలు కలిశారు. వైసీపీ బలోపేతం దిశగా పని చేస్తామని తెలిపారు. పార్టీలో అన్ని వర్గాల వారిని సమన్వయం చేసుకుంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చే విధంగా పనిచేయాలని పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వారికి సూచించారు.

## ఎమ్మెల్యే దామచర్లకు శుభాకాంక్షలు తెలిపిన శాసనాల




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 20)

జనహృదయనేత, ఒంగోలు పట్టణ అభివృద్ధి ప్రధాత ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మీరు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మీరు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఒంగోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు రాష్ట్ర పార్టీ పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం.

# దామచర్లకు శుభాకాంక్షలు తెలిపిన పొదిలి మండల కూటమి నేతలు




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 20)**

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జన్మదినం సందర్భంగా ఒంగోలులోని ఆయన నివాసం వద్ద జరిగిన భారీ జన్మదిన వేడుకలకు పొదిలి మండల కూటమి నేతలు భారీగా తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా దామచర్లకు వారు ఒక్కొక్కరిగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, పొదిలి పట్టణ టిడిపి అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, ఖాశీం, ముని శ్రీనివాసులు, దొంతలూరి వెంకట్రావు, బొడ్డు సుబ్బయ్య, రమేష్, సామి రాజా, వరికుంట్ల వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాళ్లు షేక్ షహనాజ్ బేగం, మెహరున్నీసా, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు బి విజయలక్ష్మి, ఇతర నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై దామచర్లకు పూల బొకేలు అందజేసి, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.


















# జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2025

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 20)**

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2025లో భాగంగా కందుకూరు సబ్ కలెక్టర్ కుమారి తిరుమణి శ్రీపూజ, 36 వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల బ్యానర్‌ను తేదీ: 20.01.2025 ఆవిష్కరించారు. నేటి 2025 సంవత్సర రహదారి భద్రత మాసోత్సవాల స్లోగన్ ను "రహదారి భద్రత ప్రచారం- శ్రద్ధ వహించండి" గా కేంద్ర ప్రభుత్వం వారు నామకరణం చేశారు. ఈ రహదారి భద్రత మహోత్సవాలు జనవరి 16 2025 నుండి ఫిబ్రవరి 15.2025 వరకు జరుగుతాయని కందుకూరు ఆర్టీవో టీ వీ ఎన్ లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు డిఎస్పి సిహెచ్‌వి బాలసుబ్రమణ్యం,మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రాంబాబు, కందుకూరు సిఐ కె వెంకటేశ్వర్లు, కావలి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.లక్ష్మీబాయి,కందుకూరు టౌన్ ఎస్ఐ వి.సాంబశివరావు, రూరల్ ఎస్ఐ బీబీ మహేంద్ర , మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో భాగంగా ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, కందుకూరు పరిధిలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించి తగు నివారణ చర్యలకు చర్చించారు.




# ఎమ్మెల్యే దామచర్ల పుట్టినరోజు వేడుకల్లో బీసీ కార్పొరేషన్ ఈడీ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)**

టిడిపి జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్యే దామచర్ల పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో బీసీ కార్పొరేషన్ ఈడీ ఎం వెంకటేశ్వరరావు పాల్గొని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌కి పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# దుప్పట్లు పంపిణీ




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 20)**

స్థానిక మొద్దులపల్లి గ్రామంలో రిటైర్డ్ ఆర్ఐ కడెం అల్లూరయ్య పేదలకు, వృద్ధులకు వితంతువులకు ,దివ్యాంగులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం చర్చిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రధాన ఉపాధ్యాయులు అడక రాజగోపాల్, యోగా టీచర్ పల్లెబోయిన లక్ష్మీనారాయణ, లింగాల ఏడుకొండలు గ్రామస్తులు చర్చి పాస్టర్ పాల్గొన్నారు.

# గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో అట్టహాసంగా దామచర్ల జన్మదిన వేడుకలు







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 20)**

తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద అట్టహాసంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ జన్మదిన వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి దామచర్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీడీపీ నాయకులు, అభిమానులకు కేక్ స్వయంగా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి కాటూరి వెంకట నారాయణబాబు, మాజీ శివాలయం ట్రస్టు బోర్డు చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని, సోమిశెట్టి చిరంజీవి, ఒగ్గు వెంకటరామయ్య, సామి రాజా, షేక్ షబ్బీర్, యర్రమోతు శ్రీను, వరికూటి వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాళ్ళు షేక్ షహనాజ్ బేగం, మెహరున్నీసా, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పొదిలి నగర పంచాయతీ కార్యాలయంలో పని చేస్తున్న కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.

# ప్రజా ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించాలి




## జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

## ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

## పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ కార్యక్రమానికి 81 ఫిర్యాదులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)**

ప్రజా ఫిర్యాదులను పరిష్కారించుటకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పోలీస్ అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యల గురించి జిల్లా ఎస్పీ,పోలీస్ అధికారులుకు విన్నవించుకున్నారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పీ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అందిన ఆయా ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, చీటింగ్, జాబ్ ఫ్రాడ్, భూ వివాదాలు, ఇతర సమస్యల గురించి ప్రజా ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సీఐ యన్. శ్రీకాంత్ బాబు, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, డిసిఆర్బీ సీఐ దేవ ప్రభాకర్, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐలు రజియా సుల్తాన్, ప్రభాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.